# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 06 ఏప్రిల్ , 2026 | పేజీలు : 05



వివరాలు లోపలి పేజీలలో

సామాజిక సమానత్వానికి కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

# ఈ కార్యాలయానికి తాళాలు వేసేదే ఉండదు

తలుపులు ఎప్పుడు బార్లగానే...
వైద్యుడు... సిబ్బందికి సమయపాలనే పాటించరు..!

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** పెన్‌పహాడ్ మండల కేంద్రంలో ఆయుర్వేద ఔషధశాల సెలవు రోజైన ఆదివారం తెరిచే ఉంది. దీనికి కార్యాలయ సిబ్బంది తాళాలు వేయకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. శనివారం పని ముగించుకొని పోయిన సిబ్బంది పొరపాటున తాళం వేయకుండా మరిచివెళ్ళారా... లేక ఏ ఇతర కారణాలతోనైనా తాళం వేసి వెళ్ళలేదా అన్నది అంతు చిక్కడం లేదు. ఈ ప్రాంగణంలోనే ప్రభుత్వ పశువైద్యశాల, ప్రభుత్వ వైద్యశాల ఉన్నాయి. బస్సు స్టాఫ్ సమీపంలోనే రోడ్డుపై ఉన్న ఈ కార్యాలయాల ప్రాంగణంలో స్థలం విశాలంగా ఉండడంతోపాటు భారీ వృక్షాలు ఉండడంతో ప్రయాణికులతోపాటు గ్రామ ప్రజలు అక్కడ ప్రతి రోజు సేదతీర్చుకుంటారు. చిన్నారులు సైతం ఆట పాటలతో సందడి చేస్తారు. రోజులాగే ఆదివారం కూడా అక్కడికి వెళ్ళిన కొందరు ఆయుర్వేద ఔషధ శాలకు తాళం వేయకుండా, తలుపులు బార్లుగా తెరిచిఉండడం వారికి కనిపించింది. ఔషధశాల లో ఎవరైనా ఉన్నారా అని చూస్తే ఎవరూ కూడా కనబడలేదు. దీంతో కొందరు ఔషధాలయం తలుపులు బార్ల తీసిఉ న్న చిత్రాన్ని సెల్‌ఫోన్‌లో బంధించారు. సిబ్బంది నిర్లక్ష్యాని కి ఇది అద్దం పడుతుండగా అక్కడ పనిచేస్తున్న వైద్యుడు, ఇతర సిబ్బంది సమయపాలన కూడా ఏనాడు పాటించిన పాపాన పోలేదని స్థానికులు వాపోతున్నారు. ఏ పార్టీ అధికారం లోకి వస్తే ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల అండదండలతో రోగులకు సేవలు చేయకుండా



ఇండ్లకే పరిమితమవుతున్నారని ఆరోపిస్తున్నారు. మందుబాబులు సైతం ప్రభుత్వ కార్యాలయాల సముదాయాన్ని అడ్డాగా చేసుకొని అక్కడ మద్యం సేవించి ఖాళీ సీసాలను అక్కడ ప డేసి వెళ్తున్నారని ఈ విషయం అధికారులకు తెలిసినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఔషధాలయానికి తలుపులు బిగించి తాళం వేయకపోవడంతో అందులో ఉన్న విలువైన మందులతోపాటు ఫర్నీచర్ ఇతర సామాగ్రికి భద్రత లేకుండా పోయిందని ఉన్నతాధికారులు దీనిపై విచారణ చేసి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**మండల కేంద్రంలోని ఆయుర్వేద ఔషధ శాలకు ఎప్పుడు తాళాలు వేసేదే ఉండదు. తలుపులు కూడా 24/7 ఎప్పుడు బార్లగానే తీసి ఉంటాయి. ఆదివారంతో పాటు ఇతర సెలవు దినాల్లో కూడా ఇదే పరిస్థితి. వైద్యుడు, సిబ్బంది సమయ పాలనే పాటించరు. పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద ఔషధశాల పరిస్థితిపై ప్రజాపక్షం ప్రత్యేక కథనం.**

**కార్యాలయ తలుపులు బార్లుగా తెరిచి ఉండడం ఏమిటి?**

**ఈ విషయం నా దృష్టికి రాలేదు... అడిగి తెలుసుకుంటాను : ఔషధశాల వైద్యులు రాంప్రసాద్**

ఆయుర్వేదిక్ ఔషధశాలకు ఆదివారం సెలవు దినమైనా తలుపులు బార్లుగా తెరిచి ఉండడంపై ఔషధ శాల వైద్యులు తన్నీరు రాంప్రసాద్‌ను ప్రజాపక్షం వివరణ కోరగా తలుపులు బార్లుగా తెరిచి ఉండడమేమిటని తిరిగి ప్రశ్నించడం గమనార్హం. ఈ విషయం మీరు చెప్పేంత వరకు నా దృష్టికి రాలేదని మా సిబ్బందిని అడిగి తెలుసుకుంటానని చెప్పడం జరిగింది.

# మద్దతు ధరకు నాణమైన ధాన్యాన్ని తీసుకురావాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రబీలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నల్గొండ సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తూర్పార బట్టి తాలు,తరుగు, చెత్త వంటివి లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ ధాన్యానికి ప్రకటించిన 2389 రూపాయలు, కామన్ వెరైటీకి 2369 రూపాయల మద్దతు ధరను పొందవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తూర్పారబట్టే యంత్రాలను సిద్ధంగా ఉంచినట్లు ఆయన వెల్లడించారు. ఈ రబీలో జిల్లాలో 401 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు 124 రైస్ మిల్లులను అనుసంధానం చేయగా, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ కొలిచే యంత్రాలు ,తూర్పారబట్టే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అన్ని సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి ఉన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో సిపిఐ ముందు




జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టు పార్టీ ముందుంటుందని జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో బాగంగా మోటకొండూర్ మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి సిపిఐ గురించి అవగాహన కల్పించారు. దేశంను మతోన్మాధ కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాల నుండి విముక్తి కోసం, సమ సమాజ స్థాపనకై రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని, కార్మికులు, రైతులు, మహిళలు తదితర ప్రజా సంఘాలు నిర్మించి వెట్టి చాకిరి విముక్తి కోసం, కార్మికులకు, కర్షకులను దోపిడీ నుంచి విముక్తి చేయడానికి పోరాటాలు చేస్తున్న పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మోటకొండూరు గ్రామ శాఖ సహాయ కార్యదర్శి జీవీకేలపల్లి పాండు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కార్యదర్శులు బీరకాయల మధు, గొట్టిపా ముల సునీల్ కుమార్, ఏండి గుంశీ, కారుపోతుల సత్యనారాయణ, గడ్డం శ్రీను, బోట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## 3,4 వార్డులలో ఇంటింటికి సిపిఐ

సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో 3,4 వార్డులలో



మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాలను వివరించారు. మండల సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల ఏఐవైఎఫ్ అధ్యక్షులు బీరకాయల మధు, ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు గొట్టిపాముల సునీల్ కుమార్, బీరకాయల నరసింహ, కొల్లూరు నాగరాజు పాల్గొన్నారు.



## యోగాతో ప్రయోజనాలు

**ప్రజాపక్షం/చండూరు:** యోగ చేయడం వలన మానవ శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయని యోగ ప్రతి రోజు చేయడం విధిగా అలవాటు చేసుకోవాలని మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం హ్యాపీ సండే కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటలకు చండూరులోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో స్కూల్ విద్యార్థులతో కలిసి యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమీషనర్ మల్లేశం , వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి, బుషివాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మావెంకన్న, కటకం రమేష్ , అయుష్ యోగ ఇన్స్పెక్టర్ ఇడికూడ వెంకటేష్ పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి అండ



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలోని మెకానిక్ యాస రాం రెడ్డి గత కొన్ని ఏళ్లుగా పక్షవాతంతో బాధపడుతూ గత శుక్రవారం మృతి చెందగా యాస గోవర్ధన్ రెడ్డి పలు రెడ్డి సంఘం వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేయగా వచ్చిన రూ.1,50,594 లను నగదు ఆర్థిక సహకారాన్ని బాధిత కుటుంబానికి అందచేసి మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా జేఏసీ నాయకులు ఎన్నేపల్లి లింగా రెడ్డి, యూత్ జేఏసీ అధ్యక్షులు ఏళ్ల సత్తి రెడ్డి, స్థానిక రెడ్డి సంఘం నాయకులు జిల్లాల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## కెసిఆర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడిని ఖండిస్తున్నాం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** గజ్వేల్ నియోజకవర్గంలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ నాయకులు దాడి చేసి అద్దాలు ఫర్నిచర్ ధ్వంసం చేయడాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, లోడి శ్రీనివాస్ గౌడ్, రంగ సత్యనారాయణ గౌడ్, నాతి రాజు గౌడ్, గట్టు శంకర్, వార్డు మెంబర్ విశాల్, కోరే బీరప్పపాల్గొన్నారు.



## ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రజలు ఉచిత కంటి వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు ఉప్పు నాగయ్య, ఐ క్యాంప్ ఇంచార్జి బత్తుల దామోదర్ రెడ్డి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో అక్షర ఫౌండేషన్, ఎస్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్స్, శ్రీకంచి కామకోటి మెడికల్ ట్రస్ట్, శంకర్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిభిరంలో 210 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, కంటి ఆపరేషన్లు అవసరమైన 38 మందిని ఆసుప్రతికి పంపించినట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ కంటి పరీ



క్షలు చేపించుకొని ముందుగానే సమస్యలను తొలగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి కాళిదాసు, సొల్లేటి ఉపేంద్రాచారి, నజీర్ భాషా, గడ్డం వీరబాబు, వీర్లపాటి వెంకన్న, రాధే శ్యామ్, వినయ్ కుమార్ రెడ్డి, గౌరిశెట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కష్టాలు తీర్చిన గ్రామ సర్పంచ్



**ప్రజాపక్షం/మర్రిగూడ :** మర్రిగూడ మండల కేంద్రంలోని తూర్పు తండా ప్రజల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గత కొన్ని ఏళ్లుగా మరమ్మత్తుకు గురై నిరుపయోగంగా ఉన్న గ్రామ పంచాయతీ బోరు నూతన మోటార్ ని ఆదివారం మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. తండాలోని త్రాగునీటి ఎద్దడిని గమనించి నీటి సరఫరాను పునరుద్ధరించి ప్రజల దాహార్తిని తీర్చారు. ఏళ్ల తరబడి మూలన పడ్డ పెద్ద మోటార్ను బాగు చేయించి, తమకు నీటి సౌకర్యం కల్పించినందుకు తండా వాసులు సంతోషం వ్యక్తం చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నల్ల చంద్రశేఖర్ గౌడ్,ముద్దం శ్రీరాములు గౌడ్ ,హనుమంతు మరియు తండా వాసులు భీమ్ జి,పరమేష్,కుమార్ ,తరుణ్ ,సంతోష్,మోహన్, సక్కు, చందూ,బోయపల్లి శ్రీరాములు గౌడ్,వీరమళ్ల గణేష్ గౌడ్ పాల్గొన్నారు.

## వెల్లంకి గ్రామంలో బడిబాట కార్యక్రమం

**ప్రజాపక్షం/రామన్నపేట :** ఆదివారం అయినప్పటికీ బడిబాట కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల వెల్లంకి ఉపాధ్యాయులు నిర్వహించారు. అదేవిధంగా బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్ దంపతులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరగా వారు అంగీకరించి వారి పిల్లలను ప్రాథమిక పాఠశాల వెల్లంకిలో చేర్చి, వెల్లంకి గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచారు. అనంతరం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని సాయంత్రం వరకు నిర్వహించారు.



ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్, ఏఏపిసి చైర్ పర్సన్లు ధన్యవాదములు తెలిపారు.

## నడిగూడెం మండలానికి చారిత్రక గుర్తింపు కల్పించాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** నడిగూడెం మండలానికి చారిత్రక ప్రాధాన్యతను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న డిలిమిటేషన్ ప్రక్రీయలో బాగంగా మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ప్రకటించాలని విద్యార్థి నాయకుడు బెల్లంకొండ నవీన్ డిమాండ్ చేశారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నడిగూడెం ప్రాంతం 19వ శతాబ్దం చివరి నుండి 20వ శతాబ్దం ప్రారంభం వరకు నాయని వంశానికి చెందిన రాజానాయని వెంకట రంగారావు పాలనలో ఒక ముఖ్య పరిపాలన కేంద్రంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. ఆ కాలంలో నిర్మించబడిన కోట పరిపాలన, న్యాయ వ్యవస్థ, సాంస్కృతిక కార్యలపాలకు కేంద్ర బింధువుగా నిలిచిందని అన్నారు. భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 1900/1920 మధ్య కాలంలో నాయని వెంకట రంగారావు ఆస్థానంతో సంబంధం కలిగి ఉన్నారని 1921లో బెజవాడ జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో జాతీయ జెండా నమూనాను సమర్పించినట్లు గుర్తు చేశారు. 1947లో భారత జాతీయ జెండాగా అధికారికంగా స్వీకరించబడిందని తెలిపారు. ఇంత టి గొప్ప చరిత్ర కలిగిన నడిగూడెం కోటకు ఇప్పటి వరకు తగిన గుర్తింపు లేకపోవడం బాధకరమన్నా రు. నడిగూడెం మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటించడంతో పాటు ప్రాంతాన్ని చారిత్రక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## మరణంపై యేసు గెలిచిన రోజే ఈస్టర్



**ప్రజాపక్షం/చివ్వేంల :** మరణంపై యేసు గెలిచిన విజయోత్సవంగా యేసుక్రీస్తు పునరుత్థానాన్ని క్రైస్తవులు ఈస్టర్ పండుగగా జరుపుకుంటారని బిషప్ దుర్గం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం ఖాసీంపేట బేతెస్థ ప్రార్థన మందిరంలో ఈస్టర్ ఆరాధనా కార్యక్రమం బేతెస్థ డైరెక్టర్ దుర్గం కరుణశ్రీ (హెప్సిబా) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వాసులకు గొప్ప శక్తివంతమైన ఈస్టర్ గుడ్‌ఫ్రైడే రోజున యేసుక్రీస్తు శిలువ వేయడంతో ప్రారంభమవుతుందన్నారు. అనంతరం ఉపవాస దినాలలో బైబిల్‌ను పూర్తిగా చదివిన నలుగురు సంఘ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజు, తీతు, అబ్రాహాము, బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** సరిగ్గా 50 ఏళ్ల క్రితం పదవ తరగతి పూర్తి చేసిన ఆనాటి పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో జరిగింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1972 నుండి 1975 వరకు 8,9,10 వ తరగతులు చదివిన నాటి విద్యార్థులు నేడు సమావేశమై ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ సంతోషంగా గడిపారు. ఆనాటి ఉపాధ్యాయులైన వెంకటరెడ్డి, వేలాద్రి లను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహరావు, వెంకటేశ్వర్లు, బాలసైదయ్య, వెంకటరెడ్డి, సుబ్బారావు, నర్సిరెడ్డి, వెంకటేశ్వర్లు, జానయ్య, రామారావు, అప్పిరెడ్డి, కృష్ణమూర్తి, సోమయ్య, జానకిరామారావు పాల్గొన్నారు.

## 5ఎకరాల గండివాము దగ్ధం



**ప్రజాపక్షం/చండూరు:** విద్యుదాఘాతంతో 5 ఎకరముల గడ్డివాము పూర్తిగా దగ్ధం అయ్యిన సంఘటన చండూరులో ఆదివారం జరిగింది. చండూరులోని ఆర్డీఓ కార్యాలయం ప్రక్కనే ఉన్న రైతు వడ్డెపల్లి యాదయ్యకు చెందిన 5 ఎకరముల పశుగ్రాసం గడ్డివాము విద్యుదాఘాతంతో పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. చండూరుకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్లగొండ నుండి ఫైర్ ఇంజన్ వచ్చే లోపే గడ్డివాము పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. చండూరులో ఫైర్ స్టేషన్ ఉంటే ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎంతో ఉపయోగం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ



**ప్రజాపక్షం/మునగాల:** మండలంలోని అన్ని గ్రామాల్లో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పెనియేలు చర్చిలో ఆర్చ్ బిషప్ డాక్టర్ జె.సుదర్శనం ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు పునరుద్దానంపై క్లుప్తంగా వివరించారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిషప్ జె జె సామ్యూల్‌సన్, సంఘ పెద్దలు కె.రాజు, కరుణమ్మ, కరుణాకర్, సువార్తరాజు, ఉపేందర్, నిరీక్షన్, సంతోషమ్మ, తబిత, రాహేల్, తిరపమ్మ, ఎల్.రాజు పాల్గొన్నారు.

## కల్వారిధార చర్చిలో ఈస్టర్ వేడుకలు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఏసుక్రీస్తు పునర్దానం ద్వారా మానవాళికి విమోచన లభించిందని పాస్టర్ మోజస్ పాల్ అన్నారు. మండలంలోని కీతవారిగూడెం, వెలిదండ గ్రామాల్లో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్వాధార చర్చిలో ఏసుక్రీస్తు పునర్దానం ఈస్టర్ వేడుకలను సంఘ సభ్యులు భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈస్టర్ సందేశాన్ని ఫాస్టర్లు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కొండ మంగమ్మ, కీత పాపమ్మ, బోయిల్ల తిమోతి, అనంతు మంగమ్మ, విజయలక్ష్మి , సుజాత, చింతమల్ల అశోక్, నాగమణి పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రజల మనిషి బాబు జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. ఆదివారం నేరేడుచర్ల జానలదిన్నె జిల్లా గ్రామంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాపోలు నవీన్‌కుమార్, తక్కెళ్ల నాగార్జున, చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, చాడ వెంకటరెడ్డి, చిట్యాల నాగేందర్, ఆంజనేయులు పాల్గొన్నారు..

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** సంఘసంస్కర్త, స్వాతంత్ర సమర యోధుడు, భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండగాని రాములు గౌడ్, తడకమళ్ళ రవికుమార్, గోపగాని రమేష్, బొజ్జ సాయికిరణ్, బొంకురి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చింతలపాలెం :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయని సర్పంచ్ పోల్నేడి నరసమ్మ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోల్నేడి శ్రీనివాసరావు, మేడిశెట్టి నర్సింహారావు, పొల్ల రాంబాబు, రామ ప్రభాకర్, చిలకల వెంకటేశ్వర్లు, వెంకటరమణ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండలంలోని ద్వారకుంట గ్రామ పంచాయితీ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పాలకి సురేష్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ వనపర్తి పిచ్చయ్య, శీలం నాగమణి కోటేశ్వర రావు, పాలడుగు జాన్, ఒగ్గు నాగేంద్రబాబు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట :** మండలం వెల్లంకి గ్రామపంచాయతీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జగ్జీవన్ రామ్ మన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మిర్యాల రాజకుమార్, వార్డుసభ్యులు నకిరేకంటి నరేష్, సండ్ల లింగయ్య, జువ్వగోని మల్లమ్మ, జినుక శాంతి, మిరియాల జగన్నాధం పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** మండలంలోని నందనం గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మొలుగు లక్ష్మయ్య, మట్ట ధనుంజయ్ గౌడ్, కంటేశ్వర, ఓంకార్, మట్ట కుమార్ గౌడ్, కొలను పెంటారెడ్డి, విద్యావేత్త కొండాపురం రామ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోస్కొండ మహేష్ బాబు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఎరుకల సుధాకర్ గౌడ్, అచ్చయ్య గౌడ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి మాదిగ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నల్ల స్వామి మాదిగ, ఈర్లపల్లి రమేష్, నల్ల యాదయ్య, మంటి లింగ స్వామి, నోముల మల్లేష్, చిప్పలపల్లి జితేందర్, నల్ల రామ స్వామి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రావు జయంతి వేడుకలను ఆదివారం మండల పరిధిలోని దోనియాల గ్రామంలో దళిత నాయకుడు అందుగుల సీతయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేదరి ప్రసాద్, కున్‌రెడ్డి శ్రీను, అందుగుల లక్ష్మయ్య. దాసరి సత్యనారాయణ, ఇడమోని సైదులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** స్వాతంత్ర్య సమరయోధుడు ,అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రావ్ జయంతిని ఆదివారం చండూరు పట్టణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , కమిషనర్ మల్లేశం , వైస్ చైర్మన్ భూతరాజు దశరథ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి, బుషిసాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ ,కొంర్రెడ్డి మధు, కోడి సుష్మావెంకన్న పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/గరిడేపల్లి:** భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ మల్లిఖార్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతి సందర్భంగాఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టైపిస్టులు పిచ్చయ్య, రామకృష్ణ, అటెండర్ దుర్గయ్య పాల్గొన్నారు.

మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, సిఐ చరమందరాజు, ఎస్ఐ చలిగంటి నరేష్, సర్పంచ్ గుండు రామాంజీగౌడ్ ల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవదానం, బల్లూరు సందీప్, అమరరాపు కరుణాకర్, బాబు, రాజు, పిడమర్తి విజయ్, పిట్ట మైసయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/దేవరకొండ;** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతి సందర్భంగా ఆదివారం దేవరకొండలోని బస్టాండ్ వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, యేసయ్య, జిల్లా కార్యదర్శి రమేష్, పట్టణ అధ్యక్షులు ప్రభు, నవీన్, హరీష్, శివ, చందు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి సందర్భంగా సర్పంచ్ బుడిగె బాలరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంచాల వెంకన్న, ఎంఆర్‌పిఎస్ మోటకొండూరు మండల అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్ మాదిగ, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చివ్వెంల :** మండలంలోని గుంజలూరు గ్రామంలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఆదివారం గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొనకొండ పావని మహేష్, వార్డు సభ్యులు పెదపోలు చందన వీరయ్య గౌడ్, సుంకరి ఉపేందర్, పెద్ది అంజయ్య, కొప్పు శివ తదితరులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండలములోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మహేశ్వరం సతీష్,గ్రామ పెద్దలు ఈద రాములు, చెరుకు శ్రీరాములు గౌడ్,ఆమంచ రమేష్, నల్ల శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీలో భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను సమతా ప్రాంగణం వద్ద మహారాజుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 119 వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఆదివారం పట్టణంలోని ఎన్జీ కాలేజీ పక్కన ఉన్న విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరల్లా విజయ్ కుమార్ పాల్గొన్నారు. పట్టణంలోని ఎన్జీ కాలేజీ ముందు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు,భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.







## ఆర్థిక సాయం అందజేత

ప్రజాపక్షం/భువనగిరి : మండల పరిధిలోని పచ్చర్ల బోడుతండా గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం మధ్యరాత్రి అనారోగ్యంతో బానోతు రవిందర్ మృతి చెందాడు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి నరసింహ, తన భర్త తనుశ్రీ ఫెర్టిలైజర్ ప్రొఫెసర్ బానోతు నరసింహ ఆదివారం ఉదయం రూ.5 వేల ఆర్థికసాయంను కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామంలో ఎవరు మృతిచెందినా అంత్యక్రియలకు ఆర్థికసాయం అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోతు నరసింహ, దేవసోతు నరేష్, భానోతు బన్నిలాల్ పాల్గొన్నారు.

## శిరిడి సాయిబాబా నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ పట్టణ కేంద్రంలోని శిరిడి సాయిబాబా మందిర నూతన కమిటీ ఎన్నిక గౌరవ అధ్యక్షులుగా సోమన బోయిన సతీష్, గౌరవ సలహాదారులుగా డాక్టర్ బొడిగె దశరథ, దంతూరి సత్తయ్య, అధ్యక్షులుగా గౌరీశెట్టి అశోక్, ఉపాధ్యక్షులుగా బోళ్ల రామ చంద్రయ్య, పోకల రమేష్, ప్రధాన కార్యదర్శిగా పంజాల రమేష్, సహాయ కార్యదర్శిగా కోవాకుల సాయి, గజ్జల అమరేందర్, రేవూరి అమరేందర్, ప్రచార కార్యదర్శులుగా కూర నరసింహ, సుంకోజు ఆంజనేయులు, కోశాధికారిగా చీకటిమల్ల వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా బుంగమట్ల కిష్టయ్య, బుంగమట్ల ఆనంద్, బోడ కుమార్, రచ్చ లక్ష్మీనారాయణ, బచ్చు శ్రీనివాస్, చింతల ప్రశాంత్, శ్రీ రోజు శ్రీరాములు, తాళ్ల శ్రీనివాస్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## విద్యాభివృద్ధికి అరుణ్ కుమార్ కృషి అభినందనీయం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : గత 45 సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాథ్స్ లెక్చరర్‌గా పనిచేస్తూ ప్రిన్సిపల్ హోదాకు ఎదిగిన బిక్కుమల్ల అరుణ్ కుమార్ విద్యాభివృద్ధికి చేసిన కృషి అభినందనీయమని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాథ్స్ లెక్చరర్‌గా పనిచేసి ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొంది ఖమ్మం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న బిక్కుమల్ల అరుణ్ కుమార్ పదవి విరమణ కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. అరుణ్ కుమార్ ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ల సంఘం నాయకులు గోనరెడ్డి మధుసూదన్ రెడ్డి, అభిజిత్, సంతోషి, దెబ్బడి సుమన, పవన్ పాల్గొన్నారు.



## సిరిపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ

ప్రజాపక్షం/రామన్నపేట : సిరిపురం గ్రామంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరగనున్న డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతి ఉత్సవాల నిర్వహణకు కమిటీని ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షులుగా సుక్క శ్రవణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. గౌరవ సలహాదారులుగా గాదే పెంటయ్య, మామిడి పెంటయ్య నియమితులయ్యారు. గౌరవ అధ్యక్షులుగా గాదె యాదయ్య, గాదె శంకరయ్య బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా గాదె అరవింద్, నందిపాటి అనిల్ నియమితులయ్యారు. జనరల్ సెక్రటరీలుగా గాదె రమేష్, గాదె సురేష్ పనిచేయనున్నారు. సంయుక్త కార్యదర్శులుగా గాదె జానీ, ముటాపురం చంద్ర శేఖర్ బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## రామన్నపేట మండలం వడ్డెర సంఘం కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/రామన్నపేట : వడ్డెర సంఘం మండల నూతన కమిటీని స్థానిక గరిక సత్యనారాయణ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పల్లపు బాలయ్య తెలిపారు. మండల అధ్యక్షుడిగా దండుగుల సమ్మయ్య, గౌరవ అధ్యక్షులుగా పల్లపు రాములు, బోదాసు బిక్షపతి, గొలుసుల ప్రసాద్, నర్ర శ్రీశైలం, వరికుప్పల కాశీరాం, ఉపాధ్యక్షులుగా రూపని వెంకటేష్, శివరాత్రి రాజు, బోదాసు పెద్ది రాజు, ప్రధాన కార్యదర్శిగా దండుగుల సాలయ్య, కార్యదర్శిగా వరికుప్పల రాజ మల్లేష్, కోశాధికారిగా గొలుసుల మల్లేష్, ప్రచార కార్యదర్శి భోదాసు నరేష్, శివరాత్రి రఘుపతి, నరేష్, ఓర్సు మహేష్, కార్యవర్గ సభ్యులుగా శివరాత్రి అశోక్, మహంకాళి శ్రీకాంత్, బోదాస్ నరేష్, రాపోలు లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ బోదాస్ మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్, కోశాధికారి వరికుప్పల స్వామి, గొలుసుల అంజయ్య, బోదాసు సంతోష్ పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం పశువుల సంత నిర్వహణ



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొండమల్లేపల్లి పశువుల సంతను నిర్వహిస్తున్నట్లు కాంట్రాక్టర్ వర్కాల భాస్కర్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తికి చెందిన వర్కాల భాస్కర్‌రెడ్డి గ్రామ పంచాయతీ నిర్వహించిన సంత బహిరంగ వేలం పాటలో పాల్గొని పశువుల సంతను 3కోట్ల 8లక్షల ఒక్క వేయి రూపాయలతో దక్కించుకున్నారు. ఆదివారం సంతలో పూజలు నిర్వహించి సంతను ప్రారంభించారు. సంతకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సంతను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశువుల సంతను మరింత అభివృద్ధి చేసి గ్రామ పంచాయతీకి ఆదాయాన్ని చెల్లిస్తూ సంతలో అన్ని రకాల వసతులను గ్రామ పంచాయతీ కల్పించేటట్లు చేస్తామని అన్నారు. రైతులు, వ్యాపారులు పశువుల సంత నిర్వహణకు సహకరించాలని కోరారు.

## ఎస్‌ఎఫ్‌సి నిధులను విడుదల చేయాలి



ప్రజాపక్షం/అర్వపల్లి : గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్ఎఫ్‌సి నిధులను విడుదల చేయాలని బిఆర్‌ఎస్ సర్పంచులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు సర్పంచులు మాట్లాడారు. రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామ పంచాయితీకి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఎస్ఎఫ్‌సి నిధులను విడుదల చేయకుండా తాత్సారం చేయడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. జనవరి నెలలో సిఎం రేవంత్ రెడ్డి తన కొడంగల్ నియోజక వర్గంలో జరిగిన సర్పంచుల సమ్మేళనం సభలో ఇచ్చిన మాట ప్రకారం మార్చి నెలలో ఎస్‌డిఎఫ్ నిధుల నుంచి పెద్ద గ్రామ పంచాయితీకి రూ.10లక్షలు, చిన్న గ్రామ పంచాయితీకి రూ.5లక్షలను మంజూరు చేస్తానని చెప్పిన నిధులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్‌ఎస్ సర్పంచుల గ్రామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరులో చిన్నచూపు చూస్తుండడంతో అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సర్పంచులు వల్లపు గంగయ్య, మేడి వీరస్వామి, కర్నాటి వెంకన్న, బానోతు సైదులు, నున్న యాదగిరి, నాయకులు బొడ్డు సోమరాజు, కేలోతు హరిలాల్ నాయక్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం



ప్రజాపక్షం/తిప్పర్తి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ తిప్పర్తి సర్పంచ్ బద్దం రజిత సుధీర్ లు అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలో వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డ్‌లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం తాసిల్దార్ రామకృష్ణతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలన్నారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పాశం సంపత్,మాజీ సర్పంచులు గుండా సత్యనారాయణ,రొట్టెల రమేష్,జాకటి మోష, ఆదిమూలం ప్రశాంత్ పాల్గొన్నారు.



## రేషన్‌షాపు సీజ్ డీలర్‌పై కేసు నమోదు

ప్రజాపక్షం/డిండి; డిండి మండలంలోని బ్రహ్మణపల్లి రేషన్ షాపును ఆదివారం సివిల్ సప్లై డిప్యూటి తహశీల్దార్ ముబీన్ తనిఖీ చేశారు. సరుకుల్లో తేడాలు రావడంతో షాపును సీజ్ చేసి, డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేశారు. ఈసందర్భంగా డిటిసిఎస్ ముబీన్ మాట్లాడుతూ పౌర సరఫరాల విషయంలో డీలర్లు లబ్దిదారులకు సరుకులను చేరవేసే సమయంలో అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలుంటాయని లబ్దిదారుల నుండి బియ్యాన్ని తక్కువ ధర కు తీసుకొని ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని ఎవరు కూడా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేయొద్దని సూచించారు. లబ్దిదారులు సైతం బియ్యాన్ని అమ్ముకోవద్దని తెలిపారు.

## తెలంగాణ అస్తిత్వంపై దాడి సహించం

ప్రజాపక్షం/గరిడేపల్లి: తెలంగాణ అస్తిత్వంపై దాడి చేయడం సిగ్గుచోటని హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్, సర్వారం పిఎసిఎస్ సింగిల్ విండో డైరెక్టర్, బిఆర్‌ఎస్ గిరిజన నాయకులు గుగులోతు నీలాహేమ్లా నాయక్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్‌లో తెలంగాణ జాతీయ పిత, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే కార్యాలయంపై దాడి జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ ఎస్టీసెల్ నాయకులు గుగులోతు సందీప్‌నాయక్, గుగులోతు వెంకట్రాం, బాలునాయక్, శ్రీను, నరేందర్‌నాయక్ పాల్గొన్నారు.

## స్మారక భవన నిర్మాణాన్ని పరిశీలించిన కరుణ



ప్రజాపక్షం/అర్వపల్లి : మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం స్మారక భవన నిర్మాణ సెకండ్ ఫ్లోర్ భవన నిర్మాణ పనులను పాదూరి కర్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మారక భవనం నిర్మాణం చేయడం చాలా సంతోషకరమన్నారు. అమరుల త్యాగాలు ఎప్పటికి మరువలేవని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున్ రెడ్డి, కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత అని ముత్తిరెడ్డికుంట 19వ వార్డు కౌన్సిలర్ ఎర్రమల్ల దినేష అన్నారు. ఆదివారం వార్డులో శ్రమదానం చేశారు. సంతోషిమాత దేవాలయం నుంచి అద్దంకి నార్కట్‌పల్లి ప్రధాన రహదారితోపాటు వార్డులో వెలసిన కంపచెట్లు తొలగించి మురుగు కాల్వలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. కార్యక్రమంలో కొణిదెల బిక్షపతి, పి.రాములు, విశ్వనాథం, నరేష్, గోపి, మహేష్, శ్రీనివాసచారి, గోవర్ధన్, నాగరాజు, సాయిదీప్ తదితరులు పాల్గొన్నారు.



# డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగేందర్‌గౌడ్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నూతన అధ్యక్షుడిగా బంటు నాగేందర్‌గౌడ్ ఆదివారం ఎన్నికయ్యారు. అదేవిధంగా ట్రెజరరీగా షేక్ సయ్యద్ హుస్సేన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగేందర్‌గౌడ్ మాట్లాడుతూ డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయ్ వెల్ఫేర్‌లో పనిచేసే వారి సమస్యల సాధనకు తాను కృషి చేస్తానన్నారు. అందరిని కలుపుకోనిపోయి వారి సమస్యల సాధనకు పాటుపడ్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా ఇన్‌చార్జి ఉప్పల సురేందర్‌కుమార్, రాష్ట్ర అధక్షుడు హబీబ్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మ య్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

# దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్

**ప్రజాపక్షం/రామన్నపేట :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట, చిట్యాల మరియు నార్కట్పల్లి మండలాల దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం రామన్నపేటలో శని, ఆదివారం నాడు నిర్వహించడం జరిగింది .అందులో భాగంగా ఆదివారం ఈ శిబిరానికి సమారోప కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి పాల్గొని మార్గదర్శకం చేశారు. ఈ శిబిరంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటినీ ప్రజల కందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి యువమోర్చా అధికార ప్రతినిధి సతీష్ యాదవ్ అధ్యక్షత వహించగా నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి నకిరకంటి మొగులయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మైల నరసింహ పాల్గొన్నారు.



# మహానేత జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** భారత మాజీ ఉప ప్రధాని, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ 119 జయంతి సందర్భంగా పట్టణంలోని వై జంక్షన్ వద్ద గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ గుడిపాటి శిరీషనవీన్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల కోసం పోరాడిన యోధుడు జగ్జీవన్‌రామ్ అని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరధనాయక్, సామాజికవేత్త డాక్టర్ జె.రాజు అన్నారు. స్థానిక బీసీ భవన్‌లో ఆదివారం ఆయన విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో దాసరాజు జయరాజు, చేగొండి మురలీయాదవ్, పిల్లలమర్రి రవికుమార్, తిరుపతయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ నలగొండ టౌన్:** విద్యార్థులు మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ బాధ్యతయుతంగా మెలగాలని ఎం జి యు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మహనీయుల జయంతి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి సభ అధ్యక్షత డాక్టర్ ప్రేమ్ సాగర్,డాక్టర్ మహమ్మద్ షరీఫ్,డాక్టర్ మ్యాథరి ఆనంద్,డాక్టర్ కట్ట కిరణ్మయి సబవత్ రమేష్ నాయక్, అనిల్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.




# నకిరేకల్ మైనారిటీ అధ్యక్షుడిగా ఎంఏ మతీన్ ఎన్నిక

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణ మైనారిటీ సంఘం అధ్యక్షుడిగా ఎంఏ మతీన్ ఆదివారం ఎన్నికయ్యారు. తనపై ఉంచిన నమ్మకానికి మైనారిటీ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. మైనారిటీల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసంకృషిచేస్తానన్నారు.విద్య, ఉపాధి, ఆరోగ్యం రంగాల్లో అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కులం, మతం, పార్టీ భేదాలు లేకుండా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మైనారిటీల అభివృద్ధి, గౌరవమే లక్ష్యంగా పని చేస్తానని ఆయన తెలిపారు.

# పల్లెపహాడ్‌లో పిడుగు పాటుతో గేదే మృతి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని పల్లెపహడ్ గ్రామంలో పిడుగు పాటుతో రైతు జాగిల్లపురం హరికృష్ణకు చెందిన పాడి సుడిగేదే మృతి చెందింది. ఆదివారం ఉదయం ఉరుకులు, మెరుపులతో కూడిన వర్షం పడడంతో అకస్మాత్తుగా పిడుగు పడి తన వ్యవసాయ బావి వద్ద ఉన్న షెడ్డులో కట్టేసిన గేదె మృతిచెందిందని, సుమారు ఒక రూ.1,50,000 విలువ గల గేదెను కోల్పోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.





# ఆఫీసర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఆఫీసర్స్ క్లబ్ సర్వసభ్య సమావేశం గౌరవాధ్యక్షుడు పోతుల మల్లయ్య అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులు గా పూజర్ల శంభయ్య, బొబ్బలి శేఖర్ రెడ్డి, యాట మధుసూదన్ రెడ్డి, పోతుల రామచంద్రయ్య, సారంగి నాగయ్య వ్యవహరించారు.ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షులుగా మారుపాక నర్సయ్య,ఉపాధ్యక్షులుగా కప్పల యాదయ్య, తాటికొండ క్రిష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బాణాల. రాంరెడ్డి,సహాయ కార్యదర్శులుగా వంటల. ఆనంద్ బాబు, వంటి పాక . సోమేష్, కోశాధికారిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, క్రీడల కార్యదర్శి పిల్లలమర్రి. శ్రీనివాస్,సాంస్కృతిక కార్యదర్శిగా సామంత పూరి మురళి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పున్న శ్రీనివాస్,రాచకొండ శ్రీధర్, ప్రచార కార్యదర్శిగా చిక్కుల సుధాకర్, కార్యవర్గ సభ్యులుగాఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.

# ధ్యానం,దివ్యత్వం,అందాల కలయి బుద్ధవనం



**ప్రజాపక్షం/నందికొండ:** సాయంత్రపు నిశ్శబ్దంలో బుద్ధవనం మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. శబ్ద, వాతావరణ కాలుష్యానికి దూరంగా, ప్రకృతి మధ్యలో విరాజిల్లుతున్న ఈ అంతర్జాతీయ ఆధ్యాత్మిక ప్రదేశం, సందర్శకులను మౌనానుభూతిలోకి తీసుకెళ్తోంది.అలాంటి వాతావరణంలో ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్‌పి అక్షన్ష్ యాదవ్ నాగార్జునసాగర్ పర్యటించారు బుద్ధవనంలోని మహాస్తూపం వద్ద వెలిగించిన బుద్ధ జ్యోతులు ఆ ప్రదేశానికి మరింత ఆధ్యాత్మిక కాంతిని తెచ్చాయి. ఆ కాంతిలో కొద్దిసేపు ధ్యానంలో ఉన్న ఎస్‌పి, అక్కడి ప్రశాంతతను ఆస్వాదించారు.తరువాత సమావేశ మందిరంలో ప్రదర్శించిన లఘు చిత్రం బుద్ధవనం చరిత్ర, నిర్మాణ విశిష్టతలను తెలియజేసింది. ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర స్వాగతం పలుకుతూ కండువాతో అయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ అక్షన్ష్ యాదవ్ మాట్లాడుతూ, "బుద్ధవనం కేవలం ఒక పర్యాటక కేంద్రం మాత్రమే కాదు మనసుకు శాంతిని అందించే ఆధ్యాత్మిక నిలయం" అని అభిప్రాయపడ్డారు. నిర్మాణ సౌందర్యం, ప్రకృతి అందాలు, ధ్యాన వాతావరణం కలిసిన ఈ ప్రదేశం ప్రతి ఒక్కరూ తప్పక సందర్శించాల్సిన స్థలమని పేర్కొన్నారు.బుద్ధవనం, నాగార్జునసాగర్‌కు కేవలం పర్యాటక ప్రాధాన్యం మాత్రమే కాకుండా, ఆధ్యాత్మిక గుర్తింపును కూడా తీసుకువస్తోందని ఆయన అన్నారు.

# సర్వం ఉత్తముడే...

## సూర్యాపేట నియోజక అభివృద్ధి ఆయనతోనే సాధ్యం

## ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పలువురు వక్తలు





**ప్రజాపక్షం/సూర్యాపేట :** దివంగత నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సర్వం ఉత్తముడేనని, సూర్యాపేట నియోజక అభివృద్ధి ఆయనతోనే సాధ్యమని ఆదివారం జరిగిన ఆయన జన్మదిన వేడుకల్లో పలువురు వక్తలు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయా ప్రాంతాలతోపాటు, నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి, మిఠాయిలను పంపిణీ చేశారు. కొంతమంది నాయకులు తమ యువ నాయకుని జన్మదినోత్సవం సందర్భంగా అన్నదానం, అల్పాహారం పంపిణీ, రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయం (రెడ్ హౌజ్)లో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది హాజరయ్యారు. భారీ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వోత్తమ్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాల్లో రాణిస్తూ సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాల ప్రజలను ఎంతో ఆకర్షిస్తున్నాడని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఏజెండాగా ఆయన ముందుకు సాగుతున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో కాబోయే శాసనసభ్యుడని ఆశాభావం వ్యక్తం చేశారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు మంచిగా ఉండేలా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చకిలం రాజేశ్వర్ రావు, పోలగాని బాలు గౌడ్, కౌన్సిలర్లు బైరు శైలేందర్, కొండపల్లి దిలీప్‌రెడ్డి, చిన్న జహీర్, గునగంటి హేమ సతీష్, నాగుల వాసు, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, చివ్వెంల, సూర్యాపేట రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, కోతి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

